TIMES OF VARTHA (21-07-24)fff_times of varha main (13-2).qxd 7/21/2024 5:22 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | ఆదివారం, 21 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 363 | పేజీలు 06 | వెల : 6/-









# ధరలకు రెక్కలు

- దళారుల కనుసన్నలలో మాయా బజారులుగా మారిన.. ప్రభుత్వ రైతు బజార్లు?
- కూరగాయల హెూల్ సేల్ కొనుగోళ్ళు రంగారెడ్డి జిల్లాలో.. అధిక ధరలకు అమ్మకాలు భువనగిరి రైతు బజారులలో.
- రోజువారి కూరగాయల ధరలను నిర్ణయించేది అధికారుల కనుసన్నలలో దళారులు?? టోకు ధరల కంటే 25 శాతం..
- పట్టించుకునే మార్కెటింగ్ శాఖ డిఎం, మార్కెటింగ్ కార్యదర్శి, జూనియర్ అసిస్టెంట్ లు దళారులతో కుమ్ముక్కు?
- భువనగిరి ప్రభుత్వ రైతు రైతుబజార్లలో కూరగాయల క్రయవికరాలు జరిపేది గుర్తింపు లేని రైతులే??
- యాదాద్రి జిల్లా కలెక్టర్ భువనగిరి రైతు బజార్లో జరుగుతున్న మధ్య దళారుల దోపిడి పై చర్యలు చేపట్టరా?





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి భువనగిరి జిల్లా

సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా పేరుతో వడివడిగా అడుగులు వేస్తూ ఆదుకుంటున్న తరుణాన ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్లలో రైతుల పండిస్తున్న కూరగాయల విగ్రహాల పేరుతో బడా దళారులు రాజ్యమేలుతున్న సంబంధిత అధికారులు చర్యలు చేపట్టిన దాఖలాలు కనుచూపు మేరలో కనిపించకపోవడంతో కూరగాయల ధరలు ఆకాశమంటుతున్నాయని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నా పట్టించుకునే మార్కెటింగ్ శాఖ అధికారులలో చలనం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.. దళారుల మధ్యవర్తులు లేకుండా చిన్న చిన్న భాగస్వామ్యం కలిగిన గ్రామీణ ప్రాంత రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం వారు పండించిన కూరగాయలు ఉత్పత్తులను నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతుబజార్లలో వినియోగదారులకు సరసమైన ధరలకు విక్రయించుకునేందుకు పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వ రైతు బజార్లను 1999 నుండి కొనసాగిస్తున్నాయి. రైతు బజార్లలో కేవలం రైతుల పండించిన కూరగాయలను విక్రయించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ జిల్లా మేనేజర్, మార్కె టింగ్ శాఖ కార్యదర్శి, ఎస్టేట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం గుర్తించిన ప్రగతిశీల రైతులతో ఎంపిక చేసిన కమిటీ ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుండి రైతుల తెచ్చే వివిధ రకాల కూరగాయల ధరలను నిర్ణయించాల్సి ఉంటుంది. అంతేగాక ఈ కూరగాయల ధరలో స్థానికంగా విక్రయిస్తున్న కూరగాయల టోకు ధరలకంటే 25 శాత, స్థానిక రిటైల్ ధరల కంటే 20 శాతం తక్కువ ధరలను నిర్ణయిస్తూ రైతు బజార్లలో వినియోగదారులకు విక్రయించాల్సి ఉంటుంది.

మిగతా 8లో..

# పాలకులు మారిన దారులు మారవా

- ఏండ్లు గడుస్తున్నా కనిపించని రోడ్ల మరమ్మత్తులు
- వానకాలం గుంతల మాటున ప్రమాదం
- గుంతలున్నాయి జాగ్రత్త.
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు.
- తుతూ... మంత్రంగానే మరమ్మతులు



3లో..

# రాజ్యాంగంపై కాంగ్రెస్ దాడి..

- ఇచ్చిన హామీలు ఆ పార్టీ అమలు చేయటం లేదు
- గవర్నర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందనీ, రాజ్యాంగం మీద అది దాడి చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఇదే అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన గవర్నర్ రాధాకృష్ణన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగ యువతపై సీఎం రేవంత్ రెడ్డి నిర్భందాన్ని ప్రయోగిస్తున్నారనీ, కేసులు పెడుతున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామనీ, జాబ్‌కార్డు



ప్రకటిస్తామని చెప్పారని ఇప్పటి వరకూ ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. గ్రూప్ 1, 2, 3 పోస్టులు పెంచుతామన్న ఆ హామీని పట్టించుకోవటం లేదని వివరించారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రోత్సహిస్తున్న విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకుపోయినట్టు చెప్పారు.

మిగతా 8లో..

# మూసీ ప్రక్షాళనే ప్రజా ప్రభుత్వానికి మార్క్

## విశ్వనగరంగా హైదరాబాద్.. రూ.1.50 లక్ష కోట్లతో ప్రణాళికలు సిద్ధం

### గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీ అంటే ముక్కు మూసుకునే రోజుల నుంచి మూసీ పర్యటనకు ప్రపంచ దేశాల యాత్రికులు క్యూ కంటే రోజులు రాబోతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యాటక కేంద్రమైన లండన్ ఐకానిక్‌గా మూసీని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అలాగే, మూసీ పరిసర ప్రాంతాల్లో 24 గంటల పాటు మార్కెటింగ్ జరిగేలా అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. వికారాబాద్ నుంచి నల్లగొండ వరకు స్వచ్ఛమైన నీరందించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చరిత్రలో నిలిచిపోయేలా మూసీ ప్రక్షాళన ఉండ బోతుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లిలో నిర్మించిన ఫ్లైఓవర్‌ను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అధ్యక్షతన నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రానికే తలమానికంగా ఉన్న జంట నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65 శాతం జంట నగరాలను విశ్వనగరాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. నగరంలో ఎలాంటి ట్రాఫిక్ అవాంతరాలు, డ్రయినేజీ సమస్యలు, చెరువు, కుంటల కబ్జాల నుంచి రక్షించేందుకు 'హైడ్రా' సంస్థను ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ నగరం తెలంగాణ నిరుద్యోగులకు మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారికీ ఉపాధి కల్పిస్తోందన్నారు. అందుకే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. హైదరాబాద్‌లో ఎలాంటి సమస్యల పరిష్కారానికైనా వెంటనే నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలను తీసుకొచ్చినట్టు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌తో హైదరాబాద్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందన్నారు. వట్టినాగులపల్లి, నార్సింగ్, గోపన్‌పల్లి, మంచిరేవుల ప్రాంతాల్లో భూములు ఎకరం రూ. 100 కోట్ల విలువ పలుకుతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతంలో ఐటీ, ఐఎస్‌బీ రావడంతో ఈ ప్రాంతానికి మంచి డిమాండ్ వచ్చిందన్నారు. ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందినట్టే.. సిటీ నలుమూలలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాన్ని 'కోర్ హైదరాబాద్'గా తీసుకుని అర్బన్ డెవలప్‌మెంట్ కింద అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న ప్రాంతాన్ని సెమీ అర్బన్ కింద తీసుకొని.. ఈ ప్రాంతాల్లో ఐటీ కారిడార్, ఫార్మాసిటీ, పరిశ్రమలతో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నట్టు చెప్పారు.

# రేపటి నుంచి వర్షాకాల పార్లమెంట్

- ఎల్లుండి మరోమారు నిర్మల బడ్జెట్
- సంఘటిత ప్రతిపక్షం ఉరుములుమెరుపులు
- కొన్ని కీలక బిల్లుల ఆమోదానికి రంగం
- ఆగస్టు 12 వరకూ సాగే కీలకమైన సెషన్



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం (22వ తేదీ) నుంచి ఆరంభమవుతాయి. కాగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతారు. మోడీ 3.0 ప్రభుత్వానికి ఇది తొలి పూర్తి స్థాయి బడ్జెట్ అవుతుంది. సోమవారం పార్లమెంట్‌లో ఆర్థిక సర్వే వెలువడుతుంది. ఈసారి పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఇండియా కూటమి సంఘటితంగా ఉండటం, రాహుల్ గాంధీ సభలో ప్రతిపక్ష నేత కావడం వంటి పరిణామాలతో ఈ వర్షాకాల సెషన్ ఆద్యంతం ఉరుములు మెరుపులుగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రత్యేకించి నీట్ పరీక్షా పత్రాల లీక్ కేసు, రైల్వే భద్రత వంటి పలు విషయాలపై ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున నిలదీసే వీలుంది. సోమవారం ఆరంభమయ్యే సెషన్ మొత్తం 19 సిట్టింగ్‌లుగా ఆగస్టు 12వ తేదీవరకూ సాగుతుంది. ఈసారి సమావేశాలలో మోడీ ప్రభుత్వం మొత్తం ఆరు బిల్లులను ప్రవేశపెట్టనుంది. వీటిలో నూతన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్ట్. దీనిమేరకు దేశంలో 90 సంవత్సరాల నాటి విమానాల యాక్ట్‌కు ప్రత్యామ్నాయ చట్టం అమలులోకి రానుంది. జమ్మూ కశ్మీర్ బడ్జెట్‌కు ఆమోదం కూడా జరగాల్సి ఉంటుంది. అక్కడ కేంద్ర పాలన అమలులో ఉంది. బడ్జెట్‌కు ముందు దేశంలోని ఆర్థిక పరిస్థితిని విశ్లేషించే ఎకనామిక్ సర్వే సోమవారం సభ ముందుకు వస్తుంది. ఇది బడ్జెట్ స్వరూపానికి ప్రతీక అవుతుంది. కాగా పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ పార్లమెంట్‌లోని రాజకీయ పార్టీల సభాపక్ష నేతలతో సమావేశం నిర్వహించారు. సభలు సజావుగా సాగేందుకు వారి సహకారం అభ్యర్థించారు. విపక్షాల నుంచి ప్రస్తావనకు వచ్చే సమస్యల గురించి ఆరాతీశారు. ప్రతిపక్షాలకు తగు విధంగా అవకాశం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఇప్పటి సభల్లో ఇంతకు ముందటి వరకూ తటస్థంగా ఉన్న కొన్ని పార్టీలు ప్రభుత్వ మిత్రపక్షాలు

మిగతా 8లో..





## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కర్నె ప్రభాకర్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం స్థానిక చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నె ప్రభాకర్ మునుగోడు నియోజకవర్గంలో చేసిన వివిధ అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, వడ్డేపల్లి రాములు,రాసాల వెంకటేశం,ఉప్పల అంజయ్య,సికిలమెట్ల ప్రభాకర్, రాచకొండ గిరి,చిలువేరు సైదులు,గుండమల్ల సతీష్,మందుగుల సాయికిరణ్,చిలువేరు మురళి, విడం సాయి, గజం శ్రవణ్, వినుకొండ శ్రీను,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణ పురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంనికీ చెందిన అమన్ భార్య జరీనా అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి మృతురాలికి సంతాపం తెలిపారు.వారి కుటుంబానికి 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారూ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ,మందుగుల బాలకృష్ణ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్,ఉప్పరగొని యాదయ్య, రత్తిపెల్లి యాదయ్య,అందే యాదయ్య,ఉప్పల రాజయ్య,భూపని బలరాం,రాచకొండ రమేష్ బాబు,ఎండి రహీం షరీఫ్,చిలుకూరి శీను,ఉప్పల వెంకటేష్,గునిగంటి రాజు,సింగం కృష్ణ,కడారి శంకరయ్య,అబ్బు,తదితరులు పాల్గొన్నారు.

## త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ఇంటర్నేషనల్ మూన్ డే



టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్

1969 జులై 20న జాబిల్లిపై పరిశోధనలో భాగంగా మొట్టమొదట మానవులు జాబిల్లి (చందమామ)పై అడుగుపెట్టిన నీల్ ఆర్మ్స్ట్రాంగ్, హెడ్విన్ బస్ ఆల్డ్రిన్ ల జ్ఞాపకార్థం సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలోని త్రినిటీ విద్యాసంస్థలు ప్రపంచ చందమామ(జాబిల్లీ) ఇంటర్నేషనల్ మూన్ డే ను ఘనంగా నిర్వహించారు.బ్లూ డే కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అంతరిక్ష ప్రయాణ దుస్తులు మరియు కాస్ట్యూమ్స్ లలో అందరినీ ఆహ్లాద పరిచారు.ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులంద రూ నీలి రంగు దుస్తులలో వచ్చి, నీలిరంగు గాలి బుడగలు నీలిరంగులో (ఆకాశం) పాఠశాల ఆవరణను అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ ఉజ్జీని మంజుల మాట్లాడుతూ... బాల బాలికలను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ చందమామనే కాక అన్ని గ్రహాలలో విహరించాలని,ఆ దిశగా ప్రయోగాలు జరగాలని ఆశిస్తూ నీలిరంగు ప్రశాంతతకు,ప్రేరణ, విశాలమైన ఆకాశం లాంటి హృదయము కలిగి ఉండాలని, జీవకోటి మనుగడ ఆకాశం వర్షిస్తేనే జరుగుతుందని ఉద్బోధించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణా రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు లోవ కుమారి,భార్గవి, సుమలత కరుణ,మౌనిక,వనజ తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎస్.ఎస్ ద్వారా బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని




ప్రముఖ గాస్పెల్ సర్వీస్ సొసైటీ సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల సీతంపేట నందు 60 మంది విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఆళ్ళ రవీందర్, ఆళ్ళ మాధవరావు,ఆళ్ళ పానకాలరావు,ఎన్.బిక్షమయ్య మాట్లాడుతూ ఇంతటి సదావకాశాన్ని ఉపయోగించుకొని పిల్లలందరూ బాగా చదువుకొని పాఠశాల కు ఊరికి మీ ఇంటికి మంచి పేరు తేవాలని అన్నారు.గిఫ్టులు ఇచ్చిన సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సుచేత అధ్యక్షత వహించగా టి.సహదేవ్ ఆధ్వర్యంలో టి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జి.ఎస్.ఎస్ సంస్థ సభ్యులు మురళి కృష్ణ రెడ్డి,సియోను ఉపాధ్యాయుడు టి.జీవన్,అమ్మ ఆదర్శ పాఠశాల వి.ఓ పంబ జ్యోతి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

**జిల్లా జడ్జి సునీత కుంచాల**

**మైనర్లకు వాహనాలు ఇచ్చి శిక్షలకు గురికావద్దని తల్లిదండ్రులకు హితవు**

**న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**పంద్రాగస్టు తర్వాత హెల్మెట్ నిబంధనను తప్పనిసరి చేస్తాం : సీ.పీ వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్






నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం 'మైనర్ డ్రైవింగ్ - డ్రంకెన్ డ్రైవింగ్' అంశంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా జడ్జి సునీత కుంచాల ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారని, వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం చేకూరుస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. దీనిని నివారించాలని లక్ష్యంతో ప్రభుత్వం కఠిన చట్టాలను అమలులోకి తెచ్చిందని, మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులు కూడా నేరస్థులుగా పరిగణించబడతారని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారితో పాటు తల్లిదండ్రులకు కూడా చట్ట ప్రకారం మూడేళ్ళ కారాగార శిక్ష, రూ. 25 వేల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు నడిపేందుకు అనుమతించకూడదని, లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలని జిల్లా జడ్జి హితవు పలికారు. నేటి సమాజంలో అత్యధికమంది యువకులు, విద్యార్థులు రోడ్డు ప్రమాదాల గురించి ఏమాత్రం పట్టింపులేనితనం ప్రదర్శిస్తున్నారని, ఇష్టారీతిన వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, ఎదుటివారికి నష్టం చేకూరుస్తున్నారని అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందని గమనించి బయటికి వెళ్ళేటప్పుడు తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అయ్యే దుస్థితి నెలకొంటుందని అన్నారు. దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి గంటకు 19 మంది మృత్యువాత పడుతున్నారని, ఇది ఎంతో ఆందోళన కలిగించే అంశమని, ప్రతి ఒక్కరు దీని గురించి ఆలోచించాలని హితవు పలికారు. ఎన్ని చట్టాలు వచ్చినా, ప్రభుత్వ యంత్రాంగం ఎంతటి కఠిన చర్యలు చేపట్టినా కూడా, మీ ఆలోచనా విధానాల్లో మార్పు రానంతవరకు రోడ్డు ప్రమాదాల పరిస్థితిలో మార్పు రాదని అభిప్రాయపడ్డారు. సమాజానికి మనవంతు బాధ్యతగా మనం ఏం చేస్తున్నాం అనేది ప్రతి ఒక్కరు ఎవరికివారు ఆత్మవిమర్శ చేసుకుని విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం అనర్థదాయకమని జాగ్రత్తలు సూచించారు. రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతే, తల్లిదండ్రులు పడే మానసిక క్షోభ వర్ణనాతీతమని అన్నారు. ఒకవేళ ప్రాణాలు దక్కినా, తీవ్ర గాయాలపాలై అచేతనావస్థకు చేరితే ఇతరులపై ఆధారపడి జీవితం గడపాల్సి రావడం ఎంతో దుర్భరంగా ఉంటుందని గుర్తు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఇకపై మైనర్లు వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా చట్ట ప్రకారం కఠిన శిక్షలు అమలయ్యేలా చూస్తామన్నారు.

**నిబంధనలు అతిక్రమించడంతోనే ప్రమాదాల సంఖ్య పెరుగుతుంది.. సిపి కల్మేశ్వర్**

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ., మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ టేక్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సామర్థ్యానికి మించి ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో గడిచిన ఏడాదిన్నర కాలంలోనే రోడ్డు ప్రమాదాలలో 550 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. దేశవ్యాప్తంగా చూస్తే, 2018 నుంచి 2022 వరకు ఐదేళ్ల వ్యవధిలో 22.15 లక్షల వరకు రోడ్డు ప్రమాద ఘటనలు చోటుచేసుకుని, 8 లక్షల మంది అకాలమరణం చెందారని సీ.పీ ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా కేంద్రమైన నిజామాబాద్ నగర జనాభా మూడున్నర లక్షలు కాగా, ప్రమాదాలలో అంతకు రెట్టింపు సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారంటే రోడ్డు ప్రమాదాల తీవ్రత ఏ స్థాయిలో ఉందనేది అర్థం చేసుకోవచ్చని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాల పెచ్చుమీరేందుకు కారణమవుతోందని ఆక్షేపించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ముఖ్యంగా యువత అతివేగాన్ని మానుకోవాలని, రోడ్డు భద్రతా నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో అప్రమత్తతో వాహనాలు నడపాలని సీ.పీ హితవు పలికారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. వచ్చే ఆగస్టు 15 తరువాత హెల్మెట్ నిబంధనను తప్పనిసరి చేస్తామని, హెల్మెట్ ధరించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో టీ.జీ.ఎస్.పీ 7వ బెటాలియన్ కమాండెంట్ రోహిణీ ప్రియదర్శిని, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ఆర్మూర్ ఏ.సీ.పీ బస్వారెడ్డి, బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఆయా కళాశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దారుగల్లి ప్రభుత్వ హైస్కూల్ లో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలి

### పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామబాద్ నగరంలో ఉన్న హామల్ వాడి దారుగల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హమల్ వాడి దారుగల్లి ప్రభుత్వ హై స్కూల్ లో పి.డి ఎస్.యూ ఆద్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వర్షాకాలం వచ్చిందంటే స్కూల్ ప్రాంగణంలో వర్షపు నీరు చేరి డ్రెయినేజీ కి వెళ్ళే దారి లేక అక్కడే నీళ్లు జమైతున్నాయని, విద్యార్థులు క్లాస్ రూమ్స్ లోకి వెళ్ళాలన్న బయటకు రావాలన్న నీటి లో నుంచి నడుచుకుంట రావాల్సిందేనని, చిన్న వర్షానికే ఇలా ఉండే పెద్ద వర్షం పడితే పరిస్థితి ఊహించలేనిదని, స్కూల్ బిల్డింగ్ కి నీటి తడి వస్తుందని, 100 కి పైగా ఉన్న విద్యార్థులకు 2 బాత్రూమ్ లు మాత్రమే ఉన్నాయని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సైతం కూడా విజిట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి ఎస్. యూ నాయకులు మనోజ్, భరత్, అనిల్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజు నేత

టైమ్స్ఆఫ్ వార్త-ములుగు జిల్లా:



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో బీజేపీ రాష్ట్ర నాయకులు కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ..... పంజాబ్ నేషనల్ బ్యాంక్ కన్నాయిగూడెం రైతులకు అందుబాటులో ఉంటేనే ప్రజలకు, రైతులకు బ్యాంక్ నుండి రుణాలు తీసుకునే వారికి కానీ చెల్లించే వారికీ కానీ అందుబాటులో ఉండడం వలన అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికార్లకు సరైన సౌకర్యం (వసతులు) లేకపోవడం, బ్యాంక్ నుండి సేవలు అందించడానికి బిల్డింగ్స్ లేకపోవడం వలన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను 1991నవంబర్ లో ఏటూరునాగారంకు తరలించి, కన్నాయిగూడెం మండల ప్రజలకు సేవలందిస్తున్నారని, కానీ ప్రజల సౌకర్యార్థం ఇక్కడి నుండే సేవలను అందించాలని కోరారు. ఏటూరునాగారంలో బ్యాంకు ఉండడం వలన చాలా మంది ఆదివాసీ, దళిత, బహుజన వర్గాల ప్రజలు బ్యాంకు సేవలకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రజల అవసరాల కోసం కన్నాయిగూడెంకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను ఏటూరునాగారం నుండి కుతరలించి మండల ప్రజలకు, రైతులకు బ్యాంకు సేవలు అందించాలని అన్నారు. అందుకు అనుకూలమైన బిల్డింగ్స్, రవాణాసౌకర్యం, బ్యాంక్ అధికారులు ఉండడానికి అనుకూలమైన వనరులు ఉన్నాయని భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి, మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజు నేత ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరారు.

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలుసుకున్న తరిగొప్పుల



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు,రిటైర్డ్ జడ్జి తరిగొప్పుల మహేందర్, హైకోర్టు న్యాయవాది తరిగొప్పుల అమరేందర్ తో కలిసి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావును గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేయడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీని అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వారు అభినందనలు తెలియజేశారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయ దుందుభి మోగించిన చా కిరణ్ కుమార్ రెడ్డికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో చామల అభివృద్ధి చేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.

## బిజెపి కార్యకర్తకు కృత్రిమ కాలు ఏర్పాటు చేయించిన బిజెపి నియోజకవర్గ నేత శ్రీనివాస్ గార్గే

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



కొన్ని నెలల క్రితం బాన్సువాడ పట్టణంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా జరిగిన యాక్సిడెంట్ లో తన కాళ్లను కోల్పోయినటువంటి బీజేవైఎం నసూర్లాబాద్ మాజీ మండల అధ్యక్షులు గంపల సాయికుమార్ కి ఇచ్చిన మాట ప్రకారం శనివారం బాన్సువాడ నియోజవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే లైన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ సహకారంతో కృత్రిమ కాలుని అమర్చడం జరిగింది. వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చును కూడా తామే భరిస్తామని, ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిదుర సాయిలు , నస్రుల్లాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము ధనుంజయ, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-07-24)fff_times of varha main (13-2).qxd 7/21/2024 5:22 AM Page 3



# పాలకులు మారిన దారులు మారవా

- ఏండ్లు గడుస్తున్నా కనిపించని రోడ్ల మరమ్మత్తులు
- వానకాలం గుంతల మాటున ప్రమాదం.
- గుంతలున్నాయి జాగ్రత్త.
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు.
- తుతూ... మంత్రంగానే మరమ్మతులు



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్ పల్లి

శంకర్ పల్లి ప్రధాన చౌరస్తా నుండి పత్తేపురం ఫ్లై ఓవర్ వరకు గుంతల మయమైనా రోడ్లు. చిన్నపాటి వర్షానికి నగర రోడ్లు చిత్రంగా మారుతున్నాయి. ఎక్కడికక్కడే కంకరతేలి గుంతలు ఏర్పడడంతో ఈ దారి గుండా ప్రయాణించే వాహనదారులు, నడక మార్గాన వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం ముందే రోడ్లను మరమ్మతులు చేయాల్సిన ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని పలువురు మండిపడుతున్నారు. నిత్యం వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు, వాహనదారులు ప్రయాణించడానికి వణుకుతున్నారు. ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలు గుబులు పుట్టిస్తున్నాయి. ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

### ఇంజనీర్ల పర్యవేక్షణ ఏది..

ఆర్ అండ్ బి ఇంజనీర్ల పనితీరుపై నగరవాసులు మండి పడుతున్నారు. రోజువారీగా పనులు సైతం పెండింగ్ లో పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారుల మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కాలనీ రోడ్లతో పాటు అంతర్గత రోడ్డు మరింత అద్వానంగా మారాం ఖ. కంకర తేలి గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిస్తే రోడ్లపై నీరు నిలవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## బొర్లం పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లమ్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి మాట్లాడుతూ పిల్లలను ప్రతిరోజు బడికి పంపాలని, ఇంటి వద్ద వారికి ఇచ్చిన హెూ%శీ% వర్క్ పూర్తి చేసేలా చూడాలని, వర్షాకాలం ఉన్నందున పిల్లల ను ఆరోగ్యంగా ఉంచుకునే విధంగా ,అదేవిధంగా చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉ%శీ%చుకోవాలని తెలియజేశారు. తరగతి వారిగా ఏయే విద్యార్థులు సబ్జెక్ట్ వారిగా వెనుకబడి ఉన్నారో వారి సామర్థ్యాన్ని గురించి చర్చించారు. పాఠశాల ప్రారంభమై నెలరోజులు కావస్తుందన ఇప్పటినుండే విద్యార్థులను చదువుకోవడానికి ఇంటి వద్ద అనుకూలమైన పరిస్థితులు కల్పించాలని ఇంటివద్ద పిల్లలకు సెల్ ఫోన్ లు, టీవీ లు చూపించరాదని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అయ్యాల సంతోష్ ,చైతన్య, విద్యార్థుల తల్లిదండ్రులు ,తదితరులు, పాల్గొన్నారు.

## పోడు భూము సమస్యలపై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడితో చర్చ గోష్టి..

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ తో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ మాట్లాడుతూ జిల్లా లో పోడు భూముల సమస్య అసైడ్ ల్యాండ్ ప్రభుత్వ భూమి ఉన్న పట్టగా సర్వాహకులు కల్పించాలి, గత ప్రభుత్వం లో డప్పు చెప్పుకు పింఛన్ ఇప్పించాలని డిమాండ్ ఉండే ఈ ప్రభుత్వంలో అయినా సాధించాలి, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో యుపిఎస్ ప్రైమరీ స్కూల్ లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి , నాణ్యమైన విద్యను అందించాలి పలు డిమాండ్లను రాష్ట్ర నాయకులు అందించడం జరిగింది. దానికి వారు సానుకూలంగా ప్రకటించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ సీనియర్ నాయకులు, గుండె నెమిలీ భూమయ్య మాదిగ, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ మాదిగ నియోజకవర్గం ఇంచార్జ్ యాదవ రావు మాదిగ, మండల అధ్యక్షులు మైపాల్ మాదిగ, గంగాధర్ మాదిగ, సాయిలు మాదిగ, సాయిలు మాదిగ ,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## గిరిజన నాయకుల ఆధ్వర్యంలో భోగ్ బండార్ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని బాన్సువాడ బోధన్ కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన నూతనంగా నిర్మించిన గిరిజనుల ఆరాధ్య దైవం పద్మశ్రీ రామారావు మహారాజ్ విగ్రహం వద్ద శనివారం బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నేనా వత్ బధ్య నాయక్ రాథోడ్ ఆధ్వర్యంలో భోగ్ బండార్ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి రామారావు మహారాజ్ చేసిన కృషిని వివరించారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ఆయన చూపిన బాటలో ప్రయాణించి, గిరిజనులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సోదర, సోదరీమణులు, తదితరులు, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం

టైమ్స్ఆఫ్ వార్త- వర్ధన్నపేట



అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతుడి కుటుంబానికి వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన దొనికెల రమేష్ (38) లివర్ సమస్యతో బాధపడుతూ వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా శనివారం మృతుడి భౌతికదేహంపై పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.4000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు యాదగిరి, రాజేంద్రప్రసాద్, కారోబార్ బాబు, వెంకన్న, కుమారస్వామి, రమేష్, బచ్చయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చెయ్యాలి



బాదావత్ సురేష్

చిన్నగూడూరు మండల సేవాలాల్ సేన సంఘం అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గత ప్రభుత్వంలో గ్రామసభల ద్వారా ఎంపిక చేసిన వారికి మంజూరైన ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరాతు. కొత్తగా ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ నుండి రుణాలు మంజూరు చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జనసేన నాలుగో విడత సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు..

### ప్రతి ఒక్కరూ దీన్ని ఒక యజ్ఞంలా ముందుకు తీసుకెళ్లాలి : ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మల్కాజ్గిరి పార్లమెంటరీ, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఐటీ విభాగం నాయకులతో సమావేశం. ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద జనసేన నాలుగో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సు సభ్యత నమోదు కొరకై కార్యచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సభ్యత్వం యొక్క ప్రాముఖ్యత దాని వల్ల వచ్చే ప్రయోజనాలు వివరించడం జరిగింది. అదేవిధంగా ఈ సభ్యత్వాన్ని తెలంగాణ రాష్ట్ర మొత్తం ఏవిధంగా తీసుకువెళ్లాలి తద్వారా తెలంగాణలో మన జనసేన పార్టీ బలపడుతుంది అని సూచించారు. ప్రతి ఒక్కరూ దీన్ని ఒక యజ్ఞంలా ముందుకు తీసుకెళ్లి వీలైనంత ఎక్కువ సభ్యత్వాలు చేయాలని సూచించారు. అనంతరం ఐటి కోఆర్డినేటర్ మిరియాల శ్రీనివాస్, మాట్లాడుతూ గతంలో ఉపయోగించిన అప్లికేషన్ కంటే కొత్తగా రూపొందించిన సభ్యత్వ అప్లికేషన్ బాగా సులభతరమైనది చెప్పారు. క్రియాశీల సభ్యత్వం చేసిన ప్రతి ఒక్కరిని కూడా గౌరవిస్తుందని చెప్పారు. అనంతరము జనసేన పార్టీ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి మండలి దయాకర్ , కుత్బుల్లాపూర్ జనసేన పార్టీ ఇంచార్జ్ నందగిరి సతీష్ , శేర్లింగంపల్లి ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి, కాకుమాను లక్ష్మణ్ రావు పార్టీ బలోపేతంకై తమ అభిప్రాయాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ జనసేన నాయకులు కోల్లా శంకర్, కలిగినిటి ప్రసాద్, వేముల మహేష్ , అడబాల షణ్ముఖ , పులగం సుబ్బ , ఆవుల రంగబాబు , నూకల మల్లేశ్వరరావు , పసుపులేటి ప్రసాద్ , వీర మహిళలు హిందూమతి , ద్రాక్షాయిని, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ లో ఘనంగా ఊర పండుగ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో శనివారం ఊర పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నడి ఊర్ల హనుమాన్ మందిరం వద్ద గ్రామ దేవతలను ప్రతిష్టించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పోతరాజులచే ప్రత్యేక పూజలు చేపట్టారు. పట్టణంలోని ఎల్లమ్మ గుడి, మర్రి మైసమ్మ, కందరి మైసమ్మ, మహాలక్ష్మి మందిరం, పట్టణ నడి బొడ్డున ఉన్న హనుమాన్ మందిరం వద్ద అమ్మవార్లకు ధూపదీప నైవేద్యాలు, మంగళ హారతులు సమర్పించారు. డప్పు వాయిద్యాల నడుమ పోతరాజుల విన్యాసాలతో దారి పొడువున కొబ్బరి కాయలు కొడుతూ పెద్ద ఎత్తున భక్తులతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు ఎలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా, ఆయురారోగ్యాలతో ఉండాలని పట్టణంలోని అన్ని సామాజిక వర్గాల నుంచి మేకలను బలి ఇచ్చి ఊర పండుగను అత్యంత భక్తి శ్రద్దలతో, ఘనంగా నిర్వహిస్తామని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.



# రుణమాఫీతో రైతుకుటుంబాల్లో సంబరాలు..

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజీద్ హుస్సేన్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడంతో రైతు కుటుంబాలు సంబరాలు జరుపుకుంటున్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజీద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో రుణమాఫీ పొందిన లబ్ధిదారులను, కుటుంబాలను ఆయన కలిసి ముఖాముఖి చర్చించారు. రుణమాఫీ లాభనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. బ్యాంకర్స్ తో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్టయితే సంబంధిత ఏఓలకు రైతు వేదికలో ఫిర్యాదులు ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 41వేల కుటుంబాలు రుణమాఫీతో లబ్ధి పొందాయని దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ. 225 కోట్లను వెచ్చించిందని అన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేయడంతో రైతు కుటుంబాలన్నీ ఆనందంగా ఉన్నాయని అన్నారు.కొన్ని సాంకేతిక కారణాల ద్వారా కొందరు రైతులకు జాబితాలో పేరు రాలేదని అలాంటి రైతులుఎలాంటి సంకోచం లేకుండా ఉండాలన్నారు. అర్హులైన వారందరికీ రుణమాఫీ వర్తిస్తుందన్నారు.ఆయన వెంట ఏవో సిద్దిరామేశ్వర్, ఏఈఓ జ్యోతి, గ్రామ రైతులు మోహన్ ,గంగాధర్,సాయిలు,తదితరులు ఉన్నారు.



## రుణమాఫీ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### మాజీ సర్పంచ్ జాల మల్లేశ్ యాదవ్

టైమ్స్ఆఫ్ వార్త-చౌటుప్పల్:

ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాల మల్లేష్ యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని రుణమాఫీ చేసి, రైతుల పక్షపాతి ప్రభుత్వం అనడానికి నిదర్శనం అని అన్నారు. రాబోయే కాలంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. అధికారం చేపట్టిన ఏడు నెలల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తూ, అనేక సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుపోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మునగాల శివాజీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారసాల శ్రీకాంత్ యాదవ్, ఎన్నపల్లి ముత్తిరెడ్డి, ఎన్నపల్లి రవీందర్ రెడ్డి, కొంతం శేఖర్ రెడ్డి, మారసాల రాములు యాదవ్, రైతులు మునగాల వెంకట్ రెడ్డి, గండికోట లింగయ్య, పల్లె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
21-07-2024
4

## మానవత్వం చాటిన ఇందూరు యువత



### గాయాలపాలై మలమూత్ర దుర్గంలో కూరుకుపోయిన వృద్ధుడు

### సమాచారం అందుకొని సపరియలు చేసిన ఇందూరు యువత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎవరూ దిక్కులేని ఓ అనాథ వృద్ధునికి సపర్యలు చేసి ఇందూరు యువత మానవత్వాన్ని చాటుకుంది.గత కోన్ని రోజులుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గంజ్ ప్రాంతంలో సుమారు 50 ఏళ్ల వయసున్న అనాథ వృద్దుడు ఆనారోగ్యంతో ఉంటున్నాడని, అతని ఎడమ కాలికి గాయమై కదలలేని స్థితిలో పూర్తిగా ఆ కాళు ఇన్ఫెక్షన్ సోకి పురుగులు పట్టి ఉన్న పరిస్థితిని గుర్తించారు.ఒంటి నిండా మల మూత్రలతో ఉండేసరికి ఈగలు ముసిరి ఎవరు కూడా దగ్గరికి వేళ్ళలేని పరిస్థితిలో దుర్వాసనతో నిండిపోయిన ఆ వృద్ధున్ని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అక్కడికి చేరుకుని బాధ్యత వహించారు.ఆ ప్రాంతంలోని 1వ ఠాణా పోలీస్ సిబ్బందికి సమాచారం అందించారు.వెంటనే 108 అంబులెన్స్ ద్వారా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.వీరి సేవలను అక్కడి ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో 1వ ఠాణా పోలీస్ సిబ్బంది,ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు,కార్యదర్శి జయదేవ్ పాల్గొన్నారు.



## భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీలో అమ్మకానికి డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్

### బదిలీపై వెళ్లే ముందు అక్రమ నియామకం చేసి పోయే ఆలోచనలో మార్కెట్ కమిటీ అధికారులు





టైమ్స్ అఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గల కొంతకాలంగా డేటా ఇంటర్వ్యూ ఆపరేటర్ పోస్ట్ ఖాళీగా ఉండెను. ఈ పోస్టును కలెక్టర్, సంబంధిత అధికారుల అనుమతులతో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన నియమాలు జరిగేటివి. గతంలో నియమితులై పనిచేసిన డేటా ఎంట్రీ ఆపరేటర్ ఇతరేతర కారణాలతో వెళ్లిపోవడంతో ఆ పోస్ట్ గత కొంతకాలంగా తత్కాలిక ప్రాతిపదికన ఒకరు పని చేసేవారు, వారు కూడా వెళ్లిపోవడంతో భవనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఇతర సిబ్బంది కి బదిలీలు కొంచెం ఉండటంతో ఖాళీగా ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ ను ఉన్నత అధికారుల అనుమతి లేకుండా విక్రయించుకొని వెళ్లిపోయేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. ఖాళీగా ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ భర్తీకి నిబంధనలకు విరుద్ధంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఉపాధి హామీ, మార్కెటింగ్ శాఖకు సంబంధించిన అధికారుల అనుమతులు లేకుండా వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రెండు లక్షల రూపాయలు తీసుకొని నియమించుకున్నాట్లు సమాచారం. ఇట్టి నియామకం నిబంధనల ప్రకారం సమగ్ర విచారణ జరిపి అక్రమ డేటా ఎంట్రీ ఆపరేటర్ అక్రమ నియమకంపై విచారణ జరిపి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించగలరని స్థానిక నిరుద్యోగ యువత డిమాండ్ చేస్తున్నారు.

## నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేయాలని తహసీల్దార్ కు వినతి..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాష్ట్రప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా అందించే చేపపిల్లలను గత సంవత్సరంలా కాకుండా నాణ్యమైన చేపపిల్లలను అందించాలని కోరుతూ ఎడపల్లి మండల గంగపుత్ర సంఘం సభ్యులు ఎడపల్లి తహసీల్దార్ ధన్వాల్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గత సంవత్సరం ప్రభుత్వం అందజేసిన ఉచిత చేపపిల్లలు నాసిరకంగా ఉండడంతో మత్స్యకారులు నష్టపోయారని దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడున్న ప్రభుత్వం తమకు నాణ్యమైన, మంచిరకం చేపపిల్లను అందజేస్తే మత్స్యకారులకు లాభసాటిగా ఉంటుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో తహసీల్దార్ లకు ఆయా మండలాల గంగపుత్ర సంఘ సభ్యులు ప్రభుత్వానికి వినతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం ధర్మారం గ్రామ అధ్యక్షులు సుండు నర్సయ్య, పోచారం గ్రామ అధ్యక్షులు గంగాధర్, మంగల్పాహాడ్ అధ్యక్షులు రాంబోయి, బ్రాహ్మణపల్లి అధ్యక్షులు ఎం లింగం, ఎడపల్లి ఉపాఅధ్యక్షులు శ్రీనుతో పాటు పలు గ్రామాల గంగపుత్రులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు... వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని నవోదయా కాలనీలో ఇరవై లక్షల రూపయులు నిధులతో నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఏ.ఇ శ్రావణి తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, యాదగిరి, రాజిరెడ్డి, శివ శంకర్ రావు, మధన్, కిషోర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్ రావు, మహేష్, షకీల్ మున్నా, సంతోష్ బిరాదర్, ఖలీమ్, ఉమేష్, బషీర్, అజామ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు....

## నిరుపేద కుటుంబానికి అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి

రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఓరుగంటి సారయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి నిత్యవసర వస్తువులు, కింట బియ్యంను గ్రామ పెద్దల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేదలపాలిట పెన్నిధి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్నా అంటే నేనున్నానని నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ నిరుపేద కుటుంబాలకు తన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజలే ప్రాణం అంటూ ప్రజల కష్టసుఖాలు పాలుపంచుకుంటూ నేనున్నాను అంటూ ఏ కార్యక్రమానికైనా పేదల చేతుల మీదుగా సహాయం అందిస్తూ తన ఫౌండేషన్ ద్వారా అనేక కుటుంబాల జీవితాలలో ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వెలుగులు నింపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లా వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, చిర్ర దర్గయ్య, లింగాల శ్రీనివాస్, గాడిపెల్లి వెంకటయ్య, ఎన్ఎస్ యుపిఎస్సి లీడర్ సుధాకర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేంద్ర రాథోడ్ నాయక్, యాకయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పి.హెచ్.సి. ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మెడికల్ ఆఫీసర్ సస్పెన్షన్

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా మునగాల పి. హెచ్. సి. ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.శుక్రవారం జిల్లా కలెక్టర్ మునగాల పి.హెచ్.సి. కి వెళ్లగా ఆ సమయానికి మెడికల్ అఫిసర్, సిబ్బంది లేకపోవటం వల్ల కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేసారు. తదుపరి సిబ్బంది హాజరు రిజిస్టర్ ని, మెడికల్ స్టోర్ ని పరిశీలించారు. విధులపై నిర్లక్ష్యం వహించిన మెడికల్ ఆఫీసర్ ఆర్ రవీందర్, ను సస్పెన్షన్ చేశారు.అలాగే పి. హెచ్. సి. ని పరిశీలించగా పరిశుభ్రంగా లే కపోవటం పట్ల సిబ్బంది పై అసహనం వ్యక్తం చేశారు. ఎంతటి వారైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బడి మనది..బాధ్యతా మనదే..



తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుల సమావేశంలో -పేరెంట్ స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

శనివారం స్థానిక ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం ఎంతో ఆసక్తికరంగా జరిగింది.ఒక పక్క ఎడతెరిపిలేని వర్షం కురుస్తుండగానే పనులు వదిలేసి భారివర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఈ సమావేశానికి హాజరయ్యారు.సుమారు 30 మంది రెండు గంటలపాటు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.కొత్తగా వచ్చిన ఉపాధ్యాయుల బోధన పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.తమ పిల్లల్ని ఎలాగైనా దారిలో పెట్టాలని వేడుకున్నారు.కరోన తరువాత తమ పిల్లల చదువు ,బుద్ధి,క్రమశిక్షణ లోపించాయని ఆవేదన వ్యక్తం చేశారు.బడి మనదే ,దీన్ని బాగు చేయాల్సిన బాధ్యత కూడా మనదేనని ఒక పేరెంట్ ఉద్ఘాటించాడు.బడి ఈడు పిల్లల్ని బడిలో చేరుస్తామని, క్రమం తప్పకుండా పిల్లల్ని బడికి పంపిస్తామని,టీవీ లు,సెల్ ఫోన్లు,బైక్ లను వాడకుండా జాగ్రత్త తీసుకుంటామని , బడి ఆస్తిని,ఆవరణను పరిరక్షిస్తామని ,పాఠశాల నిర్వహించే కార్యక్రమాల్లో పాలు పంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు తల్లిదండ్రులను పరిచయం చేసుకుని విద్యార్థుల పట్ల వారి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని ప్రతిఒక్కరి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని,ప్రతిరోజూ సమయానికి బడికి పంపాలని కోరారు.వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటు చేసి విద్యార్థుల చదువుకు అవసరమయ్యే వ నరులు, పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తామని అన్నారు.ప్రతినెలా నిర్వహించే త ల్లిదండ్రుల సమావేశాలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు న రసా ఒడ్డి,లాల్ అహ్మద్, శేషుకుమార్, నర్సింహారావు, వెంకటేష్ ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత ఆర్మీ జవాన్లు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి, గ్రామానికి చెందిన మెట్టు ప్రవీణ్ ఇటీవల మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి పెద్ద మల్లారెడ్డి , కంచర్ల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్లు 12 వేల రూపాయలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు.






జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
21-07-2024

5


# వర్షాల దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- విస్తారంగా కురిసే వర్షానికి పాత గోడలు కూలే ప్రమాదం ఉంది
- ప్రయాణం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి
- వరద ప్రవాహాల వద్దకు వెళ్లి సెల్ఫీ ఫొటోస్ తీసుకోవడం కోసం వెళ్లొద్దు
- అత్యవసర సమయంలో 100కు ఫోన్ చేసి సహాయం పొందాలి
- తుంగతుర్తి సీఐ శ్రీనివాస్, ఎస్సై ఏడుకొండలు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల సర్కిల్ మూడు మండలాల ప్రజలను ఉద్దేశించి భారీ వర్షాల కారణంగా జాగ్రత్తలు పాటించాలని సీఐ శ్రీనివాస్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ విజ్ఞప్తి మేరకు తుంగతుర్తి, మద్దిరాల,నూతనకల్,మండలాలలోని ప్రజలంతా గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వరద ఎక్కువ అవ్వడంతో పాత ఇండ్లు,పూరి గుడిసెలు, పాత కరెంటు స్తంభాలు, విద్యుత్తు లైన్లను,బావుల వద్ద ఉన్న మోటార్ల స్టార్టర్ల దగ్గర ఉన్న విద్యుత్తు తీగలతో జాగ్రత్త పాటించాలని పలు మండలాల రైతులను ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీస్ శాఖను సిబ్బందిని పలు మండలాల ఎస్ఐలతో అవగాహన సదస్సుల ద్వారా తెలియపరచాలని అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించి సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించిన జిల్లా పోలీస్ శాఖ, పలు మండలాల ప్రజలుపోలీస్ సేవలను పొందవచ్చునని తెలిపారు.అధిక వర్షాల దృశ్య తీసుకోవాల్సిన జాగ్రత్తలు. శిథిలావస్థకు వచ్చిన నివాసాలలో ఉండవద్దు. చేపల వేటకు వెళ్ళవద్దు.. చెరువులు వాగులు పొంగ్గే వద్దకు వెళ్ళవద్దు. వాతావరణం తడిగా ఉన్నందుకు కరెంటు స్తంభాల వద్దకు వెళ్ళవద్దు,సాధారణ ప్రజలు కరెంట్ రిపేర్ పనులు చేయవద్దు. యువకులు సరదా కోసం వాగులు చెరువులు, బావుల వద్దకు చాపలు పట్టుటకు వెళ్ళవద్దు,ఈత రాని వారిని వారి కుటుంబ సభ్యులు జాగ్రత్తగా చూసుకోవాలి వారి వెంట ఉన్న పిల్లలతో వెళ్ళనీయవద్దు. భారీగా వర్షపాతం ఉండడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సూచనలు సలహాలు ఇస్తూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## ప్రజలకు ప్రజా పాలన సేవా కేంద్రం

### సమీకృత కలెక్టరేట్ సముదాయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించినకలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

6 గ్యారంటీల పథకాల గురించి గతంలో దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలను నివృత్తి చేసుకోవచ్చు మెదక్ కలెక్టరేట్ లోని ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ ప్రజా పాలన సేవా కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ పథకాల సంబంధించి గతంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల లోటుపాట్లు సవరించుకోవచ్చని చెప్పారు.నూతనంగా ప్రారంభించిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ సంబంధిత పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోనిపెద్ద మల్లారెడ్డి ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం దోమకొండ మండల కేంద్రానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి దేవరగట్టు భాల ప్రసాద్ వర్మ ఉచితంగా 100 మందికి విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుబాసి స్వామి విద్యార్థులు ఉన్నారు.

## డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం కృషి చేస్తే ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సరికాదు

### తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం ఒక వైపు కృషి చేస్తుంటే ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం ఏంటని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ ప్రశ్నించారు. శనివారం. నిజామాబాద్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేసి ఎక్సైజ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టాలని సంకల్పంతో పనిచేస్తున్నదని, అందుకు విరుద్ధంగా నిజామాబాద్ నగరంలో ఉన్న 3 కల్లు డిపోలలో గీతకార్మికులను సిట్టింగ్ జీతం పేరుతో పక్కనపెట్టి చెట్ల నుంచి కల్లు తీయకుండా కేవలం కల్తీతో ఆల్ఫ్రాజోలం, ఇతర మత్తు పదార్థాలను కలిపి కల్తీకల్లు తయారు చేస్తున్న ఘనత కల్లు కాంట్రాక్టర్లదేనని అన్నారు. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం ఏ కల్లు డిపోకు ఎక్కడ ఈత, తాటి, ఖర్జూర వనం కేటాయించారో ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం సంబంధిత ఎక్సైజ్ అధికారులపై ఉన్నదని అన్నారు. నిజామాబాద్ నగరంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, సి ఐ, ఎస్ ఐ లతో ఇతర సిబ్బంది ఉన్నప్పటికీ నీళ్లలో ఆల్ఫ్రాజోలం, ఇతర ప్రమాదకరమైన మత్తు పదార్థాలను కలిపి, కల్తీకి బానిసలుగా చేసి కల్తీ కల్లుకు బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ స్పందించి కల్లు డిపోలలో ముమ్మర తనిఖీలు చేసి కల్లును కల్తీ చేస్తున్న కాంట్రాక్టర్లను వెంటనే అరెస్టు చేసి కల్తీ కల్లును తయారు చేస్తున్న డిపోలను, విక్రయిస్తున్న కల్లు దుకాణాలను సీజ్ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వై. ఓమయ్య, పి. నర్సింగ్ రావు, బి. రఘురాం, సక్కి సురేష్, కె. గంగాధర్, అమర్, భాను, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శిని కలిసిన జిల్లా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యేలు పార్టీ జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ జీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో బిజెపి జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి సంతోష్ జీ ని కలిసిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మోరెపల్లి సత్యనారాయణ ఉన్నారు.

## ఎడపల్లిలో హరితహారం మొక్కల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





హరితహారంలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం గ్రామంలో మొక్కలు పంపిణీ చేశారు. 10వ విడత హరితహారంలో భాగంగా ఇంటింటికి వివిధ రకాల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని,మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంటుందని సెక్రటరీ నాగరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## బహుజన లెఫ్ట్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కామ్రేడ్ సబ్బని లత, కామ్రేడ్ అబ్బగోని అశోక గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా బహుజన లెఫ్ట్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు అయింది.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లోగల బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి జిల్లా కార్యాలయంలో సబ్బని లత అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా జనరల్ బాడీ సమావేశానికి బహుజన లెఫ్ట్ పార్టీ– బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పర్యవేక్షణలో 17 మందితో జిల్లా నూతన కమిటిని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో జిల్లా అధ్యక్షురాలుగా సబ్బని లత, ఉపాధ్యక్షులుగా టి. రాజు (ఎస్సీ మాల నిజామాబాద్), సాయి కుంబ్లే (ఎస్సీ మాదిగ నిజామాబాద్), ప్రధాన కార్యదర్శిగా అబ్బగోని అశోక్ గౌడ్ (బాల్కొండ), సహాయ కార్యదర్శులుగా బి. జగదీష్ (ఎస్సీ మాల జంగం బాల్కొండ), ఎం. డి. సయ్యద్ ( ముస్లిం డిచ్ పల్లి), కోశాధికారిగా దండు జ్యోతి (బిసి గంగపుత్ర ఆర్మూర్), జిల్లా కమిటి సభ్యులుగా రాజేందర్ (ఎస్సీ మాదిగ), శంకర్, మోహన్ గౌడ్, యాదయ్య, గీతాంజలి, బాల్ రాజ్, సుజాత, జి. శ్రీమాన్, ఎం. అజయ్, చంద్ర గౌడ్ లను నూతన కమిటీలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ మాట్లాడుతూ మార్క్సిజం అంబేద్కరిజం సైద్ధాంతిక రాజకీయ ఆలోచన విధానంతో పని చేస్తున్న బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) భారతీయ నమూనా మార్క్సిజం అంబేద్కరిజం సైద్ధాంతిక రాజకీయ ఆలోచన విధానంతో బహుజన శ్రామిక ప్రజలకు రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తున్నారు. బహుజన లెఫ్ట్ పార్టీ ఒకవైపు కార్మిక సంఘాల నిర్మాణం, మరోవైపు కుల సంఘాల నిర్మాణం ద్వారా కుల, వర్గ పోరాటాల ద్వారా కుల వర్గ నిర్మూలన కోసం ఉద్యమిస్తున్నారు. అనంతరం నూతన కమిటీని ఆయన అభినందించారు.

## అధికారులు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళొద్దు

### లో తట్టు ప్రాంతాల సందర్శనలో మున్సిపల్ కమిషనర్ మకరంద్ సూచన

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మున్సిపల్ కార్పొరేషన్ లోని సంబంధిత అధికారులు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి ఎక్కడికి వెళ్లవద్దని మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ సూచించారు. భారీ వర్షాల కారణంగా రెడ్ అలర్ట్ ఉన్నందున నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జోన్ 5కు సంబంధించిన ఏఈ, సానిటరీ ఇన్స్పెక్టర్ మహిపాల్ తో రిహాబిడేషన్ సెంటర్స్ బాబన్ సహ పహాడ్ లో లైనింగ్ ఏరియాస్ బోధన్ రోడ్ ప్రాంతాలను సందర్శించారు. సంబంధిత అధికారులు అనుక్షణం అందుబాటులో ఉండాలని సూచించారు. ఎలాంటి అనుమతి లేకుండా అధికారులు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లొద్దని సూచించారు.

## చదరంగంతో మేధస్సుకు పదును

### జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి

### ఘనంగా ప్రపంచ చదరంగ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి




క్రీడలు అనేకం బుద్ధి బలం, కండబలంతో ఆడడం జరుగుతుండగా చదరంగం మాత్రం మేధస్సుకు పదును పెట్టే క్రీడా అని జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రపంచ చదరంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని బురదగూడెం లో కల లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ చదరంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ చదరంగం కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మామూలుగా చదరంగం ఆటను కాయిన్స్ తో ఆడించడం సహజం కానీ, 32 మంది చదరంగం క్రీడాకారులతో మానవులనే చదరంగం లోని కాయిన్స్ గా ఉపయోగించి, చదరంగం ఆడటం వినూత్నంగా ఉందని, ఇది చాలా గొప్ప ఆలోచనని చెస్ అసోసియేషన్ సభ్యులను పాఠశాల సిబ్బందిని అభినందించారు. పిల్లల్లో సృజనాత్మకతను రూపొందించేలా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల చైర్మన్ దామెర్ల రమా సిద్దయ్య, మాజీ ఎంపీపీ, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వజీర్ సుల్తాన్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు కొంగల తిరుపతిరెడ్డి, ఈగ రవికిరణ్, చీఫ్ ఆర్బిటర్ అంబాలా కల్పనా, పీఈటి కుమార్, రేణుక, పాఠశాల ప్రిన్సిపల్ కె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వారానికొకసారి డ్రై డే పాటించాలి

### ప్రజలతో డాక్టర్ ప్రకాష్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్




వారానికొకసారి డ్రై డె పాటించాలని, కల్లడి పి హెచ్ సి డాక్టర్ ప్రకాష్ కుమార్,డాక్టర్ ప్రవీణ్ రెడ్డి మామిడిపల్లి గ్రామ ప్రజలకు తెలియజేశారు. వారం రోజులక్రితం, మామిడిపల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన, మరల ఇదేగ్రామంలోని ఇందిరమ్మ కాలనిలో, మల్లి విషజ్వరాలు విజృంభించటంతో, శనివారం నుండి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం వారంరోజులు యుంటుందని, ఈ అవకాశన్ని ప్రజలు వినియోగించుకోవాలని వారు తెలియజేశారు.ప్రజలు తమ ఇళ్లచుట్టూ పరిశరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపునీరు నిలవకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి తుకారం రాథోడ్ పరిశీలించి, గ్రామ అభివృద్ధి కమిటికి పలు సూచనలుచేస్తూ, ప్రజలు జ్వరాలపట్ల తగు జాగ్రతలు పాటించేవిధంగా తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో వీరితోపాటు,డాక్టర్ ప్రకాష్ కుమార్, డాక్టర్ పవీన్ రెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్ ముత్తన్న,, ఎంపీఓ టి. శ్రీనివాస్, డాక్టర్ స్నేహ, సరిత, సుజాత, భాగ్య, మహేష్, శ్రీలత, పద్మావతి, జిపి సెక్రెట్రి అరుణ్, వీడిసి, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి క్యారమ్స్ పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి డివిజన్ 3వ ఫేస్ లోని సీనియర్ సిటిజన్ భవనం లో మేడ్చల్ మల్కాజ్గిరి క్యారమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించు పోటీలను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తల్లితండ్రులు కూడా పిల్లలకు క్రీడల పట్ల అవగాహన పెంచి వారిని ప్రోత్సహిస్తే మంచి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు ..అంతేకాకుండా క్రీడలు పిల్లల చదువుకి ఏకాగ్రత ,వారి మానసిక ధైర్యాన్ని పెంచడానికి ప్రోత్సహిస్తాయని అన్నారు..





# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**ఏఐపీఎస్యు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**

**23 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగం గురించి చర్చించాలి**

**పెండింగ్ లో ఉన్న రూ.8214.57 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి**

**సమావేశంలో మాట్లాడిన బోడ అనిల్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతన ప్రభుత్వ హయాంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంతో పాటు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగర కార్యదర్శి సందీప్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగ సమస్యలు పరిష్కారం దిశగా చ ర్చించి పెండింగ్ లో ఉన్న రూ.8214.57 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వి డుదల చేయాలని అ న్నారు. దీనితోపాటు కొఠారి కమిషన్ ప్రకారం మొత్తం బడ్జెట్లో 30% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే రకంగా నూతన ప్రభుత్వం చొరవ చూపించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్ భవనాలను పునర్నిర్మించాలని, గత ప్రభుత్వం ప్రకటించిన హాస్టల్ మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జ్ లను పెంచి వెంటనే అమలు చేసే విధంగా నూతన ప్రభుత్వం జీవో జారీ చేయాలని అన్నారు. చదువులు చదువుకోవడం కోసం ఎటువంటి కండిషన్ లేకుండా మెమోలు, టీసీలు తీసుకు వెళ్లే విధంగా ఈ ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. దీనితో పాటు బడ్జెట్ పాఠశాలలను కమర్షియల్ కేటగిరి నుంచి డొమెస్టిక్ కేటగిరికి మార్చి విద్యుత్ నీటి చార్జీలను తగ్గించాలనీ, బడ్జెట్ పాఠశాల లను ట్రేడ్ లైసెన్స్ నుండి మినయించాలని అన్నారు దీనివల్ల విద్యార్థులపై అధిక ఫీజుల భారం పడకుండా ఉంటుందని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పాల్గొని అభిప్రాయాలను తెలిపారు.

## గంజాయి నిర్మూలనకు ప్రత్యేక నిఘా

**బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్**

**బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో ఆకస్మిక తనిఖీలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి



పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా పరిధిలో గంజాయిన్ని పూర్తిస్థాయిలో నిర్మూలన చేయడానికి ప్రత్యేక నిఘా ఉంటుందని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ తెలిపారు. నేరాల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా, వినియోగం నియంత్రణ, ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండ పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ పర్యవేక్షణలో శనివారం జిల్లాలోని బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ పరిసరాలు, అనుమానాస్పద వస్తువులను పరిశీలించి, తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా పలువురు ప్రయాణికుల బ్యాగులను సైతం తనిఖీలు చేసి, వారి వివరాలను నమోదు చేసుకున్నారు. రైల్వే స్టేషన్ లోని పార్సిల్ కార్యాలయం, ఎంట్రీ, ఎగ్జిట్ ఏరియా తదితర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్లో ఆగిన రైలు లలో, స్టేషన్ పరిధిలో ఉన్న హొటల్లో తనిఖీలు చేసి, వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ మాట్లాడుతూ, గంజాయి డ్రగ్స్ వాడటం వలన వ్యక్తి నియంత్రణ కోల్పోయి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొంతమంది వ్యక్తులు వ్యసనాలకు బానిసలై, జీవితాన్ని నాశనం చేసుకుంటూ, మత్తు కోసం అడ్డదారులు తొక్కుతున్నారని తెలిపారు. జల్సా జీవితం కోసం, సులభంగా డబ్బులు సంపాదించాలని, అక్రమ మార్గంలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతూ, అమాయక యువతను చెడు మార్గం వైపు మళ్ళించి గంజాయి కి బానిసలుగా చేస్తున్నారన్నారు. అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ రమేష్, తాళ్ల గురజాల ఎస్ఐ నరేష్ కుమార్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (జిఆర్పి) సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉదాసీనత..

**ప్రమాదంలో ప్రజా ఆరోగ్యం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి




వర్షాకాలంలో ప్రభుత్వం ఉదాసీనతతో దోమల సంతతి పెరిగి, ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతుందని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, న్యాయవాది రాజలింగం మోతే ఆరోపించారు. శనివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రభుత్వ యంత్రాంగాల ఉదాసీనత కారణంగా పారిశుద్ధ్యం లోపించి, దోమల సంతతి ఇబ్బడి ముబ్బడిగా పెరిగి, ప్రజలు దోమకాట వల్ల అనారోగ్యం పాలు అవుతున్నారని, దాని నివారణకు గట్టి చర్యలు చేపడితేనే ప్రజా ఆరోగ్యం రక్షించబడుతుందని తెలిపారు. జూన్ నుండి సెప్టెంబర్ వరకు విష జ్వరాల బాధితులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతాయని, వారిలో చాలామంది పేద, బడుగు బలహీన, మధ్యతరగతి ప్రజలేనని, దీంతో వ్యాధి నిర్ధారణ పరీక్షలకు, చికిత్సకు వారు అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులలో అతి ప్రమాదకరమైనది డెంగ్యూ వ్యాధి అని, అది అత్యంత వేగంగా విస్తరించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. పారిశుద్ధ్య పనులలో అలవిమాలిన నిర్లక్ష్యంతో పాటు భూతాపం పెరగడం విషవ్యాధులు ప్రబలడానికి ముఖ్య కారణమని ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలో హెచ్చరించిందని గుర్తు చేశారు. ఇప్పటికీ పల్లెల్లో, పట్టణాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థని సరిగ్గా లేదని ఆరోపించారు. మురుగు కాల్వలు నిర్మించి, వాటిని సరిగా నిర్వహించడం లేదన్నారు. మురుగునీటి పారుదల వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రభుత్వం యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాలోని ఇబ్రహీం పూర్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దోమలు లేని గ్రామంగా ఇబ్రహీంపూర్ 2015లో గుర్తింపు పొందిందని తెలిపారు. అక్కడ 100 శాతం ఇంకుడు గుంతల నిర్మాణంతో పారిశుద్ధ్య సమస్యను అధిగమించిన తీరు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రభుత్వాలతో పాటు ప్రజలు సైతం వ్యవహరిస్తేనే దోమ కాటు నుండి ప్రాణానికి రక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మోతే రవికుమార్, సంఘం సభ్యులు చండీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి ఎల్లప్పుడూ కార్మికుల పక్షమే

**ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య**



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ఐఎన్టియుసి ఎల్లప్పుడూ కార్మికుల పక్షమే అని సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టియుసి) ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య తెలిపారు. ఐఎన్టియుసి బాయి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ, ఐఎన్టియుసి నిరంతరం కార్మికుల హక్కుల సాధన కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు ముందుండి పోరాడుతుందన్నారు. ఐఎన్టియుసి నేత బి జనక్ ప్రసాద్ రాష్ట్ర కనీస వేతనాల అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అనంతరం సింగరేణికి కొత్త గనుల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించడం తో, దేశ ప్రధానికి రాష్ట్ర ముఖ్యమంత్రే స్వయంగా సింగరేణి బ్లాకులను కేటాయించాలని విన్నవించారనని ఆయన గుర్తు చేశారు. అనంతరం గని రక్షణ అధికారి, పిట్ ఇంజనీర్, సంక్షేమ అధికారులతో కార్మిక సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా చటాయి సబ్బల్లు, డ్రిల్ బిట్లు నాణ్యమైనవి సరఫరా అయ్యేలా చూడాలని, మహిళా కార్మికులకు సులువైన పనులు అప్పగించాలని, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు నాణ్యమైన పనిముట్లు సరఫరా అయ్యేలా చూడాలని, బూట్లు, గ్లౌజులు తదితర రక్షణ పరికరాలు సకాలంలో సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గనిపై శ్రమదానం విధానాన్ని నిలిపివేయాలని, లైన్ మెన్ కార్మికులకు అవసరమైన నాణ్యమైన పనిముట్లను సరఫరా చేయాలని, పంపు ఆపరేటర్లకు అండర్ గ్రౌండ్ లో సరిపడా గాలి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, రెండో బదిలీ కార్మికులకు అనుకూలంగా ఉండేలా కొంచెం ముందే క్యాంటీన్ తెరవాలని తెలిపారు. ఉత్పత్తితో పాటు రక్షణకు సైతం అత్యధిక ప్రాధాన్యం ఉండేలా చూడాలని, దీనికి ఐఎన్టీయూసీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. కార్మికుల సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యలను గని మేనేజర్ దృష్టి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటి చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, గని పిట్ కార్యదర్శి భీమారపు సదయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి హనుమాండ్ల రాజేంద్రప్రసాద్, నాయకులు అడుగుల రవి, పవన్, కల్పన, కలమండ స్వామి, కృష్ణమోహన్, కొమరయ్య, రమేష్, రాజేందర్, స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల అభివృద్ధికి వెయ్యి కోట్లు కేటాయించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేయడం హర్షనీయమని, దానికి ప్రతి సంవత్సరం వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకుడు యాదగిరి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మహాసభ ఆధ్వర్యంలో శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహశీల్దార్ చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మల్లేష్ మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో ఎక్కువ భాగంలో ఉన్న ముదిరాజులు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అత్యంత తక్కువ స్థాయిలో ప్రాతినిధ్యంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయహస్తంతో ముదిరాజుల్లో కొంత విశ్వాసాన్ని కలిగించిందన్నారు. అభయ హస్తంలో పేర్కొన్న విధంగా ముదిరాజ్, ముత్తరాసి, తెనుగోళ్లను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి పునరుద్ధరణ చేయాలని, ఈ మేరకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర బీసీ కమిషన్ కు ఆదేశాలు జారీ చేసి, ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరారు. చెరువు, కుంటలపై, మత్స్య సంపదపై ముదిరాజ్, ముత్తరాసి, తెనుగు, బెస్త గంగపుత్ర, గూండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి 1000 కోట్లు నిధులు మంజూరు చేసి, 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని, తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి, తగిన నిధులు కేటాయించి, దానికి ముదిరాజ్ ను మాత్రమే చైర్మన్ గా నియమించాలని కోరారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటీవ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి, చైర్మన్ ను పాలక మండలిని నియమించాలని, 50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్, మత్స్యకారుల సైతం ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. ముదిరాజుల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. ఉచిత చేప పిల్లల పథకం 100 శాతం మత్స్యకారులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని, లేదా దానికి సమానమే నగదును సొసైటీ లకు అందజేయాలన్నారు. రాజకీయరంగంలో ముదిరాజుల ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించి, శాసనమండలిలో మూడు స్థానాలు, రాజ్యసభలో ఒక స్థానం, దాదాపు పది కార్పొరేషన్లు ముదిరాజ్ లను చైర్మన్ గా నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ నాయకులు గరిగే సుమన్, యాదగిరి మహేందర్, చంద్రయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

**రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు శనివారం రామాయంపేటలో విస్తృత పర్యటన చేపట్టిన కలెక్టర్ ముందుగా బైపాస్ లో ప్రమాదాలు జరుగు స్థలం కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారుల వేగానికి కళ్లెం వేసేలా భద్రతా ప్రమాణాలు పాటించేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు
ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఈ సర్దార్ సింగ్, తాసిల్దార్ రజని తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉ ఒడేందుకు చర్యలు తీసుకోవాలిలి**

**అధికారులు హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలిలి**

**జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్‌లి**

. టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిది

శనివారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్స్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇరిగేషన్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయితీ రాజ్, సంబధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచనల మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తమై సిద్ధంగా ఉండాలని ఎలాంటి పరిస్థితులు ఐనా ఎదురుకొనేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు,పట్టణాల్లో పాత భవనాలు ఉంటే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువులు, కుంటలు, వాగులు, వల్ల ప్రవాహం, చెరువుల వద్ద నీటి మట్టం ఎప్పటికపుడు గమనిస్తూ ఉండాలనీ కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బృందంలో రెవెన్యూ, పోలీస్, పంచాయితీ, మున్సిపల్ సిబ్బంది ఉంటారు ఏదైనా సమస్యలు ఉంటే వారు వెంటనే వెళ్ళి పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఆస్తి, జంతు, ప్రాణ నష్టాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, జడ్పీ సీఈఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి, వెల్ఫేర్ ఆఫీసర్స్ కలెక్టరేట్ ఏఒ వేంకట రమణ, సుపర్డెంట్స్ పవన్ కుమార్, భద్రకాళీ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసిల్దార్స్ ,ఎంపీడిఓస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి

### చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

క్రిస్టియన్ మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి హామీ ఇచ్చారు.శుక్రవారం ఆయన పట్టణంలోని సిఎస్ఐ చర్చిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు అనంతరం చర్చి పెద్దలు చర్చి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.చర్చి నిర్మించి నవంబర్ కు 50 సంవత్సరాలు పూర్తి అవుతున్నాయని,చర్చి నిర్మించి అనేక సంవత్సరాలు అవుతున్నందున,అవసరమైన మరమ్మతులు చేయించాలని కోరారు.అదేవిధంగా క్రిస్టియన్ మైనార్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలనన్నారు. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం చర్చి పెద్దలు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చి ఫాస్టర్ రేవ యిర్మియా,పెద్దలు ఫాస్టరెట్ కార్యదర్శి బి రవి,ఫాస్టరేట్ కోశాధికారి బి కిషోర్ కుమార్, సభ్యులు కే రాజరత్నం,లూతర్,కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్,నోముల ఉపేందర్ గౌడ్,కడాలి శ్రీనివాసరావు,గుడ్ల రమేష్,జమాల్పురి నర్సోజి,రంజిత్ గౌడ్ పాల్గొన్నారు.

## అలుగునూరు గ్రామంలో ఎల్ఓసి చెక్కులు అందజేత

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్



టైమ్స్ అఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండలం అలుగునూరు గ్రామంలో కొన్నిరోజులు క్రితం రెండు కుటుంబాలకి చెందిన కరెంట్ షాక్ తో గేదెలు మృతి చెందగా వారి గ్రామానికి వెళ్లి సంబంధిత అధికారులకు తెలియజేసి రైతు కుటుంబాలకు నష్టపరిహారం కింద దుండిగల లింగరాజు కుటుంబానికి రూ.1,20,000ల చెక్కు, మల్లె బోయిన కాటమయ్య కుటుంబానికి రూ.40 వేల చెక్కులను అందజేసిన మన పేదల పెన్నిధి మన ప్రియతమ నాయకులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గారు, మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ,మండల కాంగ్రెస్ నాయకులు ,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

# రుణమాఫీతో రైతుల సంబరాలు

టైమ్స్ ఆఫ్ - వార్త బిక్కనూర్

కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండల కేంద్రంలో రైతులు రుణమాఫీ సంబరాలలొ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. వరంగల్ రైతు డిక్లరేషన్ రాహుల్ గాంధీ ఇచ్చినమాటకు కట్టుబడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా సీఎం రేవంత్ రెడ్డి సకాలంలో రూ. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేశామని తెలిపారు. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజలే కేంద్రబిందువుగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఇంత అభివృద్ధి, సంక్షేమం జరుగుతున్నా, బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని ప్రశంసించాల్సింది పోయి విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు గొప్ప పరిపాలన చేసి ఉంటే 8 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా ఎలా మారిందని ప్రశ్నించారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు ప్రాజెక్ట్ ల పేరుతో ప్రభుత్వ సొమ్మును కాంట్రాక్టర్లకు దోసి పెట్టారని ధ్వజమెత్తారు. విద్యా, వైద్య రంగాన్ని అధ్వాన్నంగా తయారు చేశారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ఎక్కువ సమయం కేటాయించాలని, వారి పట్లమర్యాదగా నడుచుకోవాలని అధికారులకు హితవు పలికారు. ప్రజా పిర్యాదులను పెండింగ్ లో పెట్టరాదని, వారం, పది రోజుల్లో వాటిని పరిష్కరించాలని స్పష్టం చేశారు. సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గాంధీ కుటుంబం ప్రాణాలైనా అర్పిస్తుంది కానీ మాట మాత్రం తప్పదు నెహ్రూ గారు ప్రధానమంత్రి ఉన్నప్పుడు పేద రైతుల పక్షాన నిలబడి ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఇంద్ర గాంధీ గారు బ్యాంకులు జాతీయం చేసి దున్నే వాడికి భూమి పేద ప్రజలకు ఇల్లు కట్టించి పంచి నారు.రాజీవ్ గాంధీ భారతదేశానికి సాంకేతిక టెక్నాలజీ అందించారు యూనివర్సిటీలో కాలేజీలు కట్టారు. సోనియా గాంధీ మనోహన్ సింగ్ హయాంలో దేశ రైతుల రుణమాఫీ ఒకేసారి చేశారు. ఇప్పుడు రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. రేవంత్ రెడ్డి రుణమాఫీ చేశారు.రుణమాఫీ పై రైతుల సందేహాల నివృత్తికి కలెక్టరేట్లలో ప్రత్యేక కౌంటర్లు మండల కేంద్రాల్లోనూ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం రైతు వేదికల్లో అందుబాటులో రైతు రుణమాఫీ లబ్ధిదారుల జాబితా ఉంచుతాం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం కామారెడ్డి







జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగంగా చేపట్టిన లో ప్యాకేజీల పెండింగ్ పనులను పూర్తి చేసేలా ముఖ్యమంత్రి ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెల్లము త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు.రైతుల రుణమాఫీ ఓ విప్లవాత్మకమైన మార్పు అని, చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. రుణమాఫీ అమలు ద్వారా సోనియా, రాహుల్ ఇచ్చిన హామీ నెరవేర్చామని చెప్పారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కారు మాఫీ చేసింది రూ.25వేల కోట్లు మాత్రమేనని.. కాంగ్రెస్ సర్కారు 8నెలల్లోనే రూ.31వేల కోట్లు మాఫీ చేసిందని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు అతిపెద్ద తప్పిదమని, దీన్ని సాగునీటి కోసం కాకుండా కమీషన్ల కోసమే నిర్మించి ప్రజా ధనాన్ని వృథా చేశారనిఅన్నారు.ఫలితంగా రాష్ట్రానికి తీరని నష్టం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ సింధు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి, పిసిసి కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్





### నిర్మాణానికి 20 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించి

### ప్రతిపాదనలు సిద్ధం చెయ్యండి.

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

శనివారం రామాయంపేట లో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలసి పర్యటించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని జిల్లాల్లో నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించిన మేరకు స్థల పరిశీలనలో భాగంగా రావడం జరిగిందని చెప్పారు రామాయంపేట మున్సిపాలిటీలో మూడు లొకేషన్లలో స్థల పరిశీలన చేయగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టిన నేషనల్ హైవే పక్కన, మరొకటి కోమటిపల్లి రోడ్డు దగ్గరలో ఉన్న భూమికి సంబంధించి పరిశీలించినట్లు చెప్పారు 20 ఎకరాలు అవసరం ఉన్న మేరకు ఎక్కడ అణువుగా ఉంటే ఆ స్థలానికి సంబంధించి సంబంధిత తాసిల్దార్ రజని, ఆర్ అండ్ బి ఈ . ఈ సర్దార్ సింగ్ ను . ప్రతిపాదన సిద్ధం చేసి అందించాలని అన్నారు. బీసీ ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అన్ని సంక్షేమ శాఖలు విద్యార్థులకు ఒకే చోట ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టినట్లయితే భేద భావన అభిప్రాయం పోతుందని సౌకర్యాలు కల్పన కూడా సులభతరం అవుతాయని ప్రభుత్వ సూచనల మేరకు స్థల పరిశీలన చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి సర్దార్ సింగ్ తాసిల్దార్ రజని సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దివ్యాంగులకు స్థానిక సంస్థ నుండి చట్టసభల వరకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,చదువుకున్న దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని,వంద శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు నెలకు 10 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల ఉద్యోగులకు పదోన్నతులు,రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని,బోగస్ సర్టిఫికెట్లతో వికలాంగుల పేరుతో ఉద్యోగాలు,పెన్షన్ తీసుకున్న వారిని గుర్తించి,తక్షణమే వారి సర్టిఫికెట్ రద్దు చేసి,అర్హులైన వారికి న్యాయం చేయాలన్నారు. దివ్యాంగుల చట్టం 2016ను పగడ్బందీగా అమలు చేయాలని కోరారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు ర్యాంపు నిర్మించాలని, వీల్ చైర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైలు, బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు.కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని,నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని,చౌక ధరల దుకాణం,మీ సేవ కేంద్రాల కేటాయింపులో సైతం వికలాంగులకు అవకాశం కల్పించి, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.దివ్యాంగులకు మోటార్ వెహికల్స్ ఇవ్వాలని, ప్రైవేటు రంగాలలో సైతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.వికలాంగుల సౌకర్యార్థం ప్రతి జిల్లా కేంద్రంలో పాఠశాల ఏర్పాటు చేసి,హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు.

# ఆ ప్రాంగణాలు బురదమయం...

### పిహెచ్సి వెళ్లాలంటే ఫీట్లు కొట్టాల్సిందే..!

### స్కూలుకు వెళ్లాలంటే స్కేటింగ్ చేయాల్సిందే...!

### ఇబ్బందులు పడుతున్న రోగులు, సిబ్బంది, విద్యార్థులు

### పట్టించుకోని అధికారులు....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వైద్యం నిమిత్తం రోగులు వస్తూ పోతూ ఉంటారు.అలాగే మండలంలోని మంగల్పాహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాటశాలకు విద్యార్థులు వస్తూ ఉంటారు.గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు ఈ ప్రాంగణాలు బురదతో రొచ్చుగా మారాయి.దీంతో పిహెచ్సి వైద్యం నిమిత్తంవెళ్తు వుండే వారికి నరకంలా మారింది.గతంలో ఈ ప్రాంగణం బయట అంతా లోతట్టు మయంగా ఉండేది.వర్షాలు పడితే చాలు ఆప్రాంగణం బయట అంతా చెరువును తలపించేది.గతంలో నూతనంగా డ్రైనేజీ నిర్మించారు.దీంతో పిహెచ్సిలో తట్టుగా మారింది.వర్షాల సమయంలో నీరంతా ఆ ప్రాంగణం లోకి చేరి బురదమయంగా మారింది.దీంతో ఎక్కడ పడితే అక్కడ బురదతో రొచ్చుగా మారి పిహెచ్సికి వైద్యం నిమిత్తం వచ్చిన వారు జారి బురదలో పడిపోతున్నారు.ప్రతిరోజు వచ్చే రోగులు,గర్భిణీలు, వైద్యసిబ్బంది ఎక్కడ జారీ పడిపోతామో అని ఆందోళన చెందుతున్నారు.ఆ ప్రాంగణంలో అడుగు పెట్టాలంటే గాలిలో ఫీట్లు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ప్రజలు అంటున్నారు.అలాగే మంగల్పాహడ్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సైతం వర్షం నీరు నిలవడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.విద్యార్థులు స్కెటింగ్ చేయాల్సి వస్తుందని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ ఇంజనీరింగ్ వ్యవస్థను ఉపయోగించుకుని వర్షం నీరు సక్రమంగా బయట మురుగు కాల్వలకు చేర్చడంతో పాటు,కార్యాలయాల ప్రాంగణాలు శుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా బజ్జూరి రమణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



బోనకల్ సబ్ డివిజన్లో నీటి పారుదల శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బజ్జూరి రమణారెడ్డి జిల్లా యూనియన్ లో అంచలంచలుగా ఎదుగుతూ శనివారం జరిగిన జిల్లా ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా బజ్జూరి రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాసన్, ఎలక్షన్ ఆఫీసర్ చుంచు వీర నారాయణ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క సమస్యలపై ఎప్పటి కప్పుడు తెలుసు కుంటూ,వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ చురుకైన వ్యక్తిగా మండలంతో పాటు,జిల్లాలో ఉన్న నీటి పారుదల శాఖ ఉద్యోగులు పక్షాన అండగా నిలవనున్నట్లు ఆయన తెలిపారు. రమణా రెడ్డి ఎన్నిక పట్ల బోనకల్ సబ్ డివిజన్ డిఈ వెంకటేశ్వర్లు, ఏఈఈ రాజేష్,, మండలంలోని పార్టీలకు చెందిన నాయకులు, సహచర ఉద్యోగులు,పలువురు లస్కర్లు,రైతులు రమణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
21-07-2024



# కూరగాయుల ధరలకు రెక్కలు

(మొదటి పేజీ తరువాయి)..




ప్రభుత్వ రైతు బజార్లో కూరగాయలు విక్రయించాలని ఉత్సాహకులు కచ్చితంగా రైతులు ఉండాల్సి ఉంటుంది. అంతేగాక ప్రభుత్వం నిర్ణయించిన కమిటీ గుర్తించిన రైతులకు ఫోటో లతో కూడిన గుర్తింపు కార్డులను వ్యవసాయ శాఖ డిస్టిక్ మేనేజర్ జారీ చేయాల్సి ఉంటుంది. అంతేగాక డోక్రా, స్వయం సహాయక మహిళ బృందాల సభ్యులు ప్రభుత్వ రైతు బజార్లో కూరగాయలమ్మేందుకు ఉత్సాహం చూస్తే సంబంధిత అధికారులు పరిశీలించి వారికి గుర్తింపు కార్డు జారీ చేసి ర్యాలీ నిర్వహించుకునేందుకు అనుమతించాల్సి ఉంటుంది. అయితే యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతు బజార్ ఒక జూనియర్ అసిస్టెంట్ కనుసన్నలలో బడా మధ్య దళారులు హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలలోని హెూల్సేల్ కూరగాయల మార్కెట్లలో కొనుగోలు చేసిన కూరగాయలను లారీలలో, డిసిఎం లలో భువనగిరి రైతు బజార్ వెనుక భాగంలో గల దారి నుండి గుట్టు చప్పుడు కాకుండా దిగుమతి చేస్తుంటారు. ఈ విషయాలు అధికారులకు తెలిసి ఉన్న చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. అంతేగాక ఒకవేళ ఆ కూరగాయల ధరలను సంబంధిత అధికారులతో, ప్రగతిశీల రైతులతో కూడిన కమిటీ ముందు చర్చించి వినియోగదారులకు విక్రయించే సరసమైన ధరలను నిర్ణయించాల్సి ఉంటుంది. హెూల్ సేల్ దళారులతో వ్యవసాయ శాఖ అధికారులు, ఎస్టేట్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న జూనియర్ అసిస్టెంట్ తో కు వ్యవహారాలు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అంతేకాక ప్రభుత్వ రైతు బజార్లను ఆధునీకరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాల్సి ఉంటుంది. రైతు బజార్లలో కూరగాయలను అమ్మే ప్రతి రైతు ఫోటో లతో కూడుకున్న గుర్తింపు కార్డును ( బ్యాడ్జీ) లను విధిగా ధరించి ప్రయవిక్రియలు నిర్వహించాల్సి ఉంటుంది. రైతు బజార్ కు వారు పండించిన సరుకులతో వచ్చే రైతులకు, వినియోగదారుల వాహనాల పార్కింగ్ స్థలాన్ని కేటాయించాల్సి ఉంటుంది. అదేవిధంగా భువనగిరి రైతు బజార్ ఎస్టేట్ ఇంచార్జ్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ తెలిపిన వివరాల ప్రకారము 56 పాత కూరగాయల షాపులు, 74 నూతనంగా నియమించ బద్ద శాపుల నిర్వాహకులు వాస్తవంగా రైతులేనా? ఎస్టేట్ అధికారి నియమించిన దుకాణాలు భువనగిరి రైతు బజార్లో క్రయ విక్రాయాలను నిర్వహిస్తున్నారు. వారి గుర్తింపు కార్డులపై విచారణ జరపాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. దళారుల ద్వారా లారీలలో భువనగిరి రైతు బజార్ కు దిగుమతి అయ్యే, టమాట, ఆలుగడ్డ, పచ్చి మిరపకాయలు, వంకాయ,బెండకాయలు,బీరకాయలు, దోసకాయలు, క్యాబేజీ బీన్, చిక్కుడుకాయలు గోకరకాయల తో పాటు వివిధ రకాల కూరగాయల ధరలను జిల్లా అధికారులు నియమించిన కమిటీ విస్తృతంగా చర్చించి నిర్ణయించిన ధరలకే వినియోగదారులకు విక్రయించాల్సి ఉంటుంది. అయితే భువనగిరి ప్రభుత్వ రైతు బజార్లో విగ్రహాలు జరుపుతున్న వారి తీరే వేరని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ రైతు బజార్ అన్న ఆలోచన లేకుండా నిరంకుశత్వంతో వినియోగదారులతో వ్యవహరిస్తున్న పట్టించు కునే అధికారులు లేరని వినియోగదారుల సంఘాల నాయకులకు ఆరోపిస్తున్నారు. భువనగిరి ప్రభుత్వ రైతు బజార్లో రాజకీయ నాయకుల కనుసన్నలలో వ్యాపారాలు కొనసాగిస్తున్న దళారులు నియమించుకున్న దుకాణదారులదే రాజ్యమని పలువురు ఆరోపిస్తున్నారు. కూరగాయల ధరలో గుర్తించిన వ్యత్యాసాన్ని ప్రశ్నిస్తే ఇష్టముంటే తీసుకోండి లేకపోతే ఎవరికి చెప్తారో చెప్పుకోండి అని హెూంకరిస్తుంటారని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా వ్యవహరిస్తున్న తరుణాన భువనగిరి ప్రభుత్వ రైతు బజార్లో చోటుచేసుకుంటున్న కూరగాయల దళారీ వ్యవస్థను గుర్తించి వారిపై విచారణ గాక, రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి రైతు బజార్లో కూరగాయల ధరలను నిర్ణయించే కమిటీ ధరలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా కలెక్టర్ టేబుల్ పై వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు,వినియోగదారుల సంఘాలు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో, జిల్లా కలెక్టర్ హనుమంతు జే జెండగే తో కోరుతున్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి రైతు బజార్ లో చోటు చేసుకుంటున్న అవకతవకలపై విచారణ జరిపి, కేవలం గుర్తించబడ్డ రైతులే క్రయ విక్రయాలు జరుపుకునే విధంగా చర్యలు చేపట్టాలని దళారీ వ్యవస్థ ఆధిపత్యాన్ని గుర్తించి వారిపై చర్య చేపట్టాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## 20సం. లుగా సేవ చేస్తున్న ఆశ వర్కర్స్‌లకు గౌరవ వేతనాలు ఇవ్వాలి

**మాధవరం కృష్ణారావు, అరికెపుడి గాంధీలకు వినతిపత్రాలు ఇచ్చిన సీఐటీయూ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం దృష్టి కీ తీసుకొని వెళ్తాము అన్నారు సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళ సమాఖ్య లీడర్ లను గుర్తించాలని మహిళ సమాఖ్య లీడర్ లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ఇటు జీహెచ్ ఎంసి ఆఫీసు లకు , పొదుపు సంఘాలకు 20సం. లుగా పని చేస్తున్న మహిళ సమాఖ్య లీడర్ లకు ఎలాంటి వేతనం లేకుండా వెట్టిచాకిరి చేపించుకుంటున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, జీహెచ్ ఎంసి అధికారులు స్పందించి మహిళ సమాఖ్య లీడర్ లను గుర్తించి వారికి గౌరవ వేతనాలు ఇవ్వాలి అని డిమాండ్ చేసారు లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కమిటీలు వేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య లీడర్ లు గణిత, సంతోషి, సరస్వతి, లావణ్య, స్వరూప, మధులత, దేవి,అనిత, లత,బిబి,భాగ్యలక్ష్మి, యోగేశ్వరీ, రోజా,సునంద, శశికళ, స్వాతి, యాదమ్మ, లక్ష్మీ, చంద్రకళ, లలిత తదితరులు పాల్గొన్నారు...

## చిన్న బీరవల్లి,రాపల్లి వాగును పరిశీలించిన రెవెన్యూ, పోలీస్ సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని చిన్న బీరవల్లి, రాపల్లి వెళ్లే వాగును శనివారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్, మధుసూదన్ నాయక్, తహసిల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో లకావత్ రాజు, ఎస్సై కడగండ్ల మధుబాబు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్, తో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న తుఫాన్ కారణంగా వరద ముంపుకు గురై ప్రాంతాలను గుర్తించే పనిలో మండల అధికారులు నిమగ్నమై ఉన్నారన్నారు. ముందస్తు చర్యలో భాగంగా మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామం వద్ద వాగు ప్రవాహ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల తో సమావేశమై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న బీరవల్లి వాగుపై నీళ్లు పారుతున్న విషయాన్ని తెలుసుకొని తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. వాగుకి ఇరువైపులా పంచాయతీ ట్రాక్టర్లు పెట్టి రాకపోకలను నిలిపివేశారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటికి రావద్దని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పోలీస్ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కూకట్ పల్లికే దక్కాలి : మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి విషయంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు మద్దత్తు ఇవ్వాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ను కలిసి విన్నవించిన కూకట్పల్లి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి సంబంధించి దశాబ్దాలుగా కూకట్పల్లికి అన్యాయం జరుగుతుంది అని, త్వరలోనే కూకట్ పల్లి నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్ ని, మైనంపల్లి హన్మంత రావుని, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్తాను అని యుగంధర్ రెడ్డి తెలిపారు.

## రైతును రాజుగా చూడడమే ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

రైతును రాజుగా చూడడమే ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొని మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నారని వారన్నార.శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 31,000 కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫి కావడంతో రైతులు సంతోష పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు అమలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఉచిత బస్సు ప్రయాణం రూ.500లకు గ్యాస్ సిలిండర్ ఉచిత విద్యుత్తు రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ సంక్షేమ పథకాలు అందించి భారతదేశంలోనే అన్ని రాష్ట్రాల్లోకెల్లా తెలంగాణ రాష్ట్రం ముందున్నది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధినేతలు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జేరిపోతుల లక్ష్మణ్ గౌడ్, తాటిపాముల జలంధర్,కుంభం యాగయ్య,నర్సింగ పెద్ద లింగయ్య,సూరు సైదులు, వల్లాల పెద్ద కోటి,చీమల లింగయ్య,రింగు నరహరి,బండారి గిరిబాబు,సైదుల కిరణ్, నిమ్మల నిరంజన్, కుంభం వీరయ్య,మాదగాని విక్రం,నిమ్మల కుమార్,కుంభం చంద్రశేఖర్, చెన్నబోయిన పరమేష్, దేవరకొండ వీరయ్య, కోటమర్తి శ్రీకాంత్, బాల్నే ఉదయ్, కుంభం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై కాంగ్రెస్ దాడి..

(మొదటి పేజీ తరువాయి)..

రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను కూడా వివరించామన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ హననం జరుగుతోందని తెలిపారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారన్నారు. ఈ అంశంపై న్యాయపోరాటం చేస్తున్నామనీ, స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు. ప్రొటోకాల్ ఉల్లంఘన జరుగుతోందని తెలిపారు. మేడిగడ్డ కొట్టుకుపోయిందనీ, కాళేశ్వరంలో లక్ష కోట్లు గంగపాలయ్యాయంటూ చిల్లర ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు సిగ్గుతో తలదించుకోవాలని విమర్శించారు. త్వరలోనే మేడిగడ్డను సందర్శిస్తామనీ, ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని చెప్పారు. పరీక్షలు వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్లకు వందల కోట్లు లాభం వస్తుందన్న సీఎం మాటలను గుర్తు చేశారు. ఇప్పుడు నాలుగు నెలలు వాయిదా వేశారు కదా? రూ. నాలుగొందల కోట్లు వస్తున్నాయా? అందులో సీఎం వాటా ఎంత? అని ప్రశ్నించారు.

## కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం..

**ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ విజ్ఞప్తి**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాల లోని ఎం.పీ.డీ.ఓ. కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల లోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యువతీ యువకులు వృత్తి నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ హాలులో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలోని వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్నటువంటి యువతి యువకులకు శ్రీ రాహుల్ రాజ్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తీర్ణులైన యువతీ యువకులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆసక్తిగల యువతి యువకులను ఎంపిక చేసుకుని వివిధ రంగాలలో వారికి శిక్షణ అందించడం జరిగిందని తద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని శిక్షణ తీసుకున్న యువతీ యువకులకు వారి ఆసక్తిని బట్టి ఆ రంగంలో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం బ్యాంకుల ద్వారా లోన్స్ మంజూరు చేయడం జరుగుతుందని ప్రతి అంశంలో బేసిక్స్ నేర్చుకోవాలని నూతనంగా ఆలోచించి ఆ రంగంలో నైపుణ్యత సంపాదించుకోవాలని చెప్పారు 2022 నుండి ఇప్పటివరకు మొత్తం 8 బ్యాచ్లలో 727 మంది యుతి యువకులు వివిధ కోర్సులలో శిక్షణ తీసుకున్నారని తెలిపారు. ప్రతి కోర్స్ యొక్క శిక్షణ కాలం 3నెలలు ఉంటుందని అన్నారు. ప్రస్తుతం 6వ మరియు 7 వ బ్యాచ్ లోని 117 మంది శిక్షణ పూర్తి చేసుకుని ఉత్తీర్ణులైన యువతీ యువకులకు సర్టిఫికెట్స్ అందజేశామన్నారు. 9వ బ్యాచ్ అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయని . కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి నాగరాజు, సెంటర్ ఇన్చార్జ్ మనీషా, సిబ్బంది రాజు, లలిత, అనిత , సంతోష, రాజేంద్రప్రసాద్ తయ్యబ్ పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కేసులే..

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ రేషన్ బియ్యం గతంలో అక్రమంగా తరలించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు క్రమశిక్షణ చర్యలు సంబంధిత విషయాలపై మాట్లాడారు. జిల్లాలోని శంకరంపేట-ఏ మండలంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ 356.50 కటల్స్ వాహనాన్ని తేది : 14.02.2023 నాడు సీజ్ చేసి అట్టి బియ్యాన్ని స్వాధీన పరచుకొని అట్టి బియ్యం మరియు వాహనంపైన **6A** కేసు మరియు ఓనర్ పైన క్రిమినల్ కేసు నమోదు చేయటం జరిగిందని తెలిపారు అట్టి స్వాదిన పరుచుకున్న బియ్యన్ని 100% ప్రభుత్వం పరం చేస్తూ అట్టి వాహనం పైన రూ. 4,00,000/- నాలుగు లక్షల రూపాయలు జరిమానా విధించటం జరిగిందన్నారు అట్టి జరిమానా 4,00,000/- సదరు వాహణదారు. ప్రభుత్వానికి చాలాన్ రూపంలో చెల్లించినందున వాహనం ను రిలీజ్ చేయడం జరిగిందన్నారు. ఇక మీదట ఇలాంటి **PDS** అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు మరియు పెద్ద మొత్తంలో జరిమానాలు విధిస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరికలు జారీచేశారు.

## రేపటి నుంచి వర్షాకాల పార్లమెంట్

(మొదటి పేజీ తరువాయి)..



కావడం, తటస్థంగా ఉన్న పార్టీలు కొన్ని పార్టీలు అంశాల వారిగా సమస్యలను ప్రస్తావించి , ప్రభుత్వాన్ని నిల దీసేందుకు రంగం సిద్ధం చేసుకుంటు న్నాయి. ఈ క్రమంలోనే ఒడిషాలోని మాజీ సిఎం సీనియర్ నేత నవీన్ పట్నాయక్‌కు చెందిన బిజెడి ఈసారి తాము బలీయ ప్రతిపక్షంగా వ్యవహరిస్తామని తెలిపింది ఇటీవలే పట్నాయక్ బిజెడి పార్లమెంటరీ పార్టీ నేతగా నవీన్ పట్నాయక్ ఎన్నికయ్యారు. ఒడిషా రాష్ట్ర ప్రయోజనాలకోసం సభలలో తమ పార్టీ బలీయంగా నినదిస్తుందని ఇటీవల నవీన్ తెలిపారు. ప్రత్యేకించి ఒడిషాకు ప్రత్యేక కేటగిరి స్థాయి డిమాండ్ ఉంటుందని వివరించారు. ఇక ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను 51 శాతం కన్నా తక్కువకు తీసుకువస్తే సహించేది లేదని, పార్లమెంట్‌లో నిలదీస్తుందని ఛైర్‌పర్సన్ హెూదాలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ తెలిపారు. ఈ సారి సెషన్‌లో బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 1949కు ఇతర చట్టాలైన బ్యాంకింగ్ కంపెనీల యాక్ట్‌లకు కూడా సవరణలు చేపట్టాలని మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ఫైనాన్స్ బిల్లు కాకుండా ఈ సారి ప్రభుత్వం విపత్తు నిర్వహణ బిల్లును కూడా లిస్ట్‌లో పెట్టింది. దీనిని ఆమోదింపచేసేందుకు ప్రయత్నించే క్రమంలో పాట్లు పడాల్సి ఉంటుంది. పార్లమెంటరీ ఏజెండాను ఖరారు చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సభా నిర్వహణల సలహా కమిటీ (బిఏసి)ని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. కమిటిలో పలు పార్టీలకు చెందిన ఎంపిలు సభ్యులుగా ఉన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066